కర్నూలు | నంద్యాల
వార్త
22 ఆగస్టు , 2023 మంగళవారం పేజీలు 4

అర్జీలను త్వరగా పరిష్కరించండి : డీఆర్ఓ నాగేశ్వర రావు

జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం

కర్నూలు, ఆగస్టు 21, ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి యస్.వి.నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ.నాగేశ్వర రావు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీల పరిష్కారంలో ఆలసత్వం వహించ కుండా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలలో మూడవ శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో ఉద్యోగుల నుంచి స్వీకరించిన పలు అర్జీలను సంబంధిత అధికారుల కార్యాలయాలకు పంపడం జరుగుతుందని, సదరు అర్జీలను సోమవారం లోపు పరిశీలించి వారికి సమాచారం

అందించడంతో పాటు అర్జీదారునికి ఇచ్చిన ఎండార్స్మెంట్ ఫిజికల్ కాపీని కూడా కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం ద్వారా సదరు గ్రీవెన్స్ రిజిస్టర్ నందు అర్జీదారుడికి అందజేసి నట్లు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

టీడీపీతోనే.. భవిష్యత్తుకు గ్యారెంటీ

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్, ఆగస్టు21, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని కాపులపల్లె, మిట్ట పల్లె గ్రామాలల్లో సోమవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని చెరువుపల్లె గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి భవిష్యత్తుకు గ్యారెంటీ కార క్రమం నిర్వహించారు.ముందుగా ఆయా గ్రామాల టీడీపీ నాయకులు,కార్యకర్తలు వారికి పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే, ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిలు ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ రూపొందించిన భవిష్యత్తుకు గ్యారెంటీ అనే మినిమేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అనంతరం ఆయా కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు.

2లో

టిడిపి కర్నూలు జిల్లాకు ఏమి చేసింది..?

: జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.. : బుగ్గన

రాష్ట్ర అబివృద్ధి వైఎస్ జగన్‌తోనే సాధ్యమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ హల్ నందు మ్మిగనూరు, మంత్రాలయం నియోజక వర్గాల అభివృద్ధిపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిల అధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, నియోజ వర్గాల్లో నెలకొన్న సమస్యలపై, అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు.

ఎమ్మిగనూరు ,ఆగష్టు 21 ప్రభాతవార్తః ప్రధానంగా సాగు, తాగునీటి పైన అలాగే నియోజక వర్గ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల మరమ్మత్తులపై చర్చ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని అన్నారు. జలవనరుల ప్రాజెక్టులకు సంబంధించి ఎల్ఎల్‌సికి నీటి విడుదల, మరమ్మత్తులు, కొత్త పనులు, నిధుల విడుదల, గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలపై చర్చించాం..వాటిని త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. రెండు నియోజక వర్గాలకు సంబంధించి జాతీయ రహదారుల ప్రతిపాదనల మంజూరు, ఆర్ఆండ్‌బి, పంచాయితీ రాజ్ రోడ్‌ల మరమ్మత్తులు, నిధులు విడుదల, నూతన రోడ్డు మంజూరు పై చర్చించడం జరిగింది. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజలు చెబుతున్న సమస్యలు, విద్యుత్ స్తంభాలు, రెవిన్యూ పరమైన ఇబ్బందులను పరిష్కరిస్తాం. ఎమ్మిగనూరు,మంత్రాలయం నియోజక వర్గంలో వెంటనే పరిష్కారం చేయగలిగిన పనులను గడువు నిర్దేశించుకుని పూర్తి చేస్తాం అన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు ప్రచారం చేస్తున్నా వాస్తవాలను ప్రజలు గ్రహిస్తునారని తెలిపారు. గాజులుదిన్నెకు వర్షను నీరే ఆధారం, దశాబ్దాల తర్వాత హంద్రీనివా సుజల స్రవంతి నుండి అధికారికంగా నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం అని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టుల్లో సామార్థ్యాన్ని 4.50 టీఎంసీల నుండి 5.50 టిఎంసీలకు పెంచినట్లు తెలిపారు. గోనెగండ్ల, కోడుమూరు మండాల లకు సాగునీరు, కృష్ణగిరి, ఎమ్మిగనూరు, డోన్ మండాలలకు తాగునీరు, సాగు నీరిచ్చేలా గాజులదిన్నె ప్రాజెక్టు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆదోనిలో రూ.250 కోట్లతో బైపాస్ రోడ్, రూ.450 కోట్లతో మడికల్ కాలేజ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో రూ.700 కోట్లతో శ్రీశైలం సంగమేశ్వరం నుంచి నంద్యాల వరకు రూ.600 కోట్లతో, నంద్యాల నుంచి జమ్మలమడుగు, మరో రూ.600కోట్లతో సోమయాజులు పల్లె నుంచి డోన్ రహదారుల నిర్మాణం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రభుత్వం సాధించిన ప్రగతి కాదా..? అన్నారు.

• వివరాలు 2లో

విద్యుత్ కోతతో.. అల్లాడి పోతున్న రైతన్న..!

- కానరాని వర్షం జాడలు

కొత్తపల్లి,ఆగష్టు 21,ప్రభాతవార్త: వేళపాళ లేని విద్యుత్ కోతతో అన్నదాతల భాధలు వర్ణణాతీతం. వర్షాలు రావడంలేదు, అందు బాటులో ఉన్న నీటితో పంటను కాపాడుకుందామంటే విద్యుత్‌కోత ఏమి చేయాలో తెలియని స్థితిలో రైతన్న కొట్టుకుమిట్టాడుతున్నా దుస్థితి. మండలంలోని కొక్కెరంచ, ఎదురుపాడు,జడ్డువారిపల్లి, గ్రామాలలో సుమారు 60 హెక్టార్లలో బోరుబావుల కింద మొక్కజొన్న, పత్తి, సోయాచిక్కుడు, పంటలు సాగు చేశారు. పొలంలో నీటి వనరుల ఉన్న విద్యుత్ కోతలతో పంటను తడిపేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. రైతుల కోసం తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా అది క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజులుగా కనీసం మూడు గంటలు కూడ విద్యుత్ సరఫరా ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నిస్తే సమాధానం ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పంధించి విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఆర్థిక మంత్రి బుగ్గన

బేతంచెర్ల,ఆగస్టు21, ప్రభాతవార్త: రా ష్ట్రంలో ఇప్పటికే ముస్లింకు అన్ని రకాల సంక్షేమ పథకా లను అమలు చేయడం జరుగుతుందని మరింత మెరుగైన సంక్షేమాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆకస్మికంగా పట్టణంలోని షాదిఖానా నందు నిర్మిస్తున్న వంటశాల, డైనింగ్‌హాల్ పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో మంచి నాణ్య త పాటించాలని సూచించారు. అనంతరం ముస్లిం మైనార్టీ నాయకులు,పెద్దలతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ముస్లింలకు కావాల్సిన సౌకర్యాల పై ఆరా తీశారు. కొలుములపల్లె రస్తాలోని ఈద్గా చుట్టు కాంపౌండ్ నిర్మాణం చేపడతామని అలాగే కర్నూలు రహదారిలో గత ప్రభుత్వ హయాంలో షాదిఖానా పేరుతో చేపట్టిన నిర్మాణ స్తానంలో ఏదైనా ప్రజా అవసరాలకు ఉపయో గపడేలా నిర్మాణాలు చేపడతామని ఆర్థిక మంత్రి అన్నారు.ఎప్పుడులేని విధంగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తేవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజా హుస్సేన్, మరు జావలి, నజీర్ అహమ్మద్, కాంట్రాక్టర్ అబ్దుల్ ఖాదర్, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు

- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

కౌతాళం, ఆగస్టు21, ప్రభాతవార్త ; మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకన్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. నాగుల చవితి సందర్భంగా పుట్టలకు పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. భ్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఈఓ వాణి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు డీయస్పీ సీతారామయ్య, సీఐ ఎరిఇషవలి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డిలు తెలిపారు.

– ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో స్వామివారిని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. శ్రావణమాస ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈయనతో పాటు వైఎస్సార్సీపీ నాయకులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి, ఆలయ మెంబర్లు పాల్గొన్నారు.

రైతుల దశాబ్దాల.. కల నేరవేరేనా..!

మెట్టభూములను తడి భూములుగా రైతన్నల పంట పొలాలు సశ్యశ్యామలం చేసేందుకు ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని విఆర్ఎస్‌పి ప్రాజెక్టును నిర్మించారు. 1988 సంవత్సరంలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నారు. 7చెరువులకు నీటిని అందిస్తూ 13వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. ముని మడుగు వాగు మధ్యలో రెండుకొండల మధ్యలో ఈ ప్రాజెక్టు నిర్మించే దిశగా గత ప్రభుత్వాల పనులు చేపట్టారు. రోజులు మారే కొద్ది రైతులకు సాగునీరు అందించాల్సిన అధికారులు నిర్లక్ష్య దోరణి నేటికి వీడడం లేదు.

ఆత్మకూరు ఆగష్టు21,ప్రభాతవార్త: 2020 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు పరిదిలో అభివృద్ధి పనులు పంట కాల్వల మరమ్మత్తులు డ్యామ్ భద్రత సిల్వేస్ గేట్లు, ఇతర సామా గ్రి కోసం జైకా వారి ఆర్థిక సహాయంతో రూ.20కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారు. ఖరీఫ్ సిజన్‌లో సాగు నీరు అందించేందుకు ముందస్తుగానే వర్షాలు రావడంతో విఆర్ఎస్‌పి ప్రాజెక్టు వర్షపునీటితో కలకలాడింది. గత నెల రోజుల క్రితం విఆర్ఎస్‌పి ప్రాజెక్టు గేటు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. రైతులు వందల హెక్టార్లలో సాగుచేసుకున్న మొక్క జోన్న పంటకు సరైన సమయంలో సాగునీరు అందక ఒక పక్క పంటలు ఎండిపోతునే ఉన్నాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో రైతన్నలకు మొక్కజోన్న పంట నష్టం వాటిలే తప్పా చేసిందంటూ ఏమిలేదంటూ చెప్పవచ్చు. ఈ ప్రాజెక్టు పరిధిలో గ్రామీణ ఇంది రేశ్వరం, వడ్లరామాపురం, కురు కుంద, గువ్వలకుంట్ల, కొత్తపల్లి, శివపురం, జి.వీరాపురంతో పాటు మరికొన్ని చెరువులకు సాగునీరు ప్రధాన కాల్వల ద్వారా వెల్లాల్సి ఉంది. అభివృద్ధి పనులు మీద పంట కాల్వలను తవ్వి ఆ పనులు మద్యంతరంగానే ముందుకు సాగకపోవడంతో పంట కాల్వలో పూడిక తీత అధికంగా ఉండడంతో పంట కాల్వలకు, చెరువులకు ప్రాజెక్టు నుంచి వచ్చేనీరు చేరడం లేదంటూ రైతన్నలు భయాందోలన చెందుతున్నారు. ప్రాజెక్టు పరిధిలో నిలచిపోయిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే విదం గా ఇరిగేషన్ అధికారులు చోరవ తీసుకోవాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. కృష్ణనది నుంచి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా విఆర్ఎస్‌పి డ్యామ్‌కు సాగునీరు అందించండి... శ్రీశైలం రిజర్వు బ్యాక్ వాటర్ కృష్ణనది పరివాహాక ప్రాంతం నుంచి విఆర్ఎస్‌పి డ్యామ్‌కు సాగునీరు అందిస్తే నల్లమలలోని 13 ఎకరాలు రెండు కారులతో సశ్యశ్యామలంగా రైతులకు సాగునీరు అందుతుందని పలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లిఫ్టు ఇరిగేషన్ పేరుతో కోట్లాది నిధులు కేటాయిస్తున్నప్పటికి వర్షాద్వారంపై ఆధారపడి ఉన్న ఈ ప్రాజెక్టుకు శాశ్వితమైన పరిష్కారమార్గం చూపలన్నదే ఈ ప్రాంత రైతుల డిమాండ్. ప్రభుత్వాలు, పాలకులు, ప్రజాప్రతినిధులు ఎంత మంది అధికారంలో ఉన్నఈ ప్రాజెక్టు వైపు కన్నెతి చూడడం లేదు. కృష్ణనది పరివాహాక ప్రాంతం నుంచి ఈ ప్రాజెక్టుకు లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తే పంటలు మూడు కారులతో ఆత్మకూరు, కొత్తపల్లి, మండలాల పరిదిలో పంట పొలాలు, మెట్ట భూములు తడి భూములుగా రైతన్నలకు సాగుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రైతులు కోరుతున్నారు.

పెండింగ్‌లో ఉన్న 132 రీఓపెన్ సర్వీసులు క్లీయర్ చేయాలి

- జగనన్నకు చెబుదాం - స్పందన విజ్ఞప్తులపై చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టరు

నంద్యాల, ఆగష్టు 21, ప్రభాతవార్తః ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో సీ స్వకరించిన విజ్ఞప్తులపై సత్వర చర్యలు తీసుకొని పరిస్కరిం చాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వోలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తిచెందేస్థాయిలో పరిష్కరించాలని సూచిం చారు. పెండింగ్‌లో ఉన్న 132 రీ ఓపెన్ సర్వీసు లకు సంబంధించి ధరఖాస్తులన్నింటిని క్లీయర్ చేయాలని కలెక్టరు అదేశించారు. మొక్కుబడి రీతిలో చేయకుండా ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. ఈకైవైసీని రెండు మూడు రోజుల్లో పూర్తిచేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన 1372 పనుల్లో 705 పనులు పురోగతిలో వున్నాయని మిగిలిన వాటిని వెంటనే గ్రౌండ్‌లోకి తీసుకోవాలని అధికారులను అదేశిం చారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంటు సర్వేత ్వరిత గతిన పూర్తిచేసి బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పరిష్కార వేదికలో కొన్ని బనగానపల్లె మండల నివాసి మాజీ సైనికుడు ఎస్ఎం బాష తనకు మాజీ సైనికుల కోటా కింద 2012 సంవత్సరంలో 174, 175 సర్వేనంబర్లలల్లో 9.8 సెంట్లు ఇచ్చారని ఆ భూమిని సాగుచేసుకుంటు న్నానని అసైన్‌మెంటు జాబితా నుంచి తొలగించా లని కోరారు. దొర్నిపాడు మండల కిష్టిపాడు గ్రామ

నివాసి బికారి సాహేబ్ తనకున్న 1.95 సెంట్ల స్థలాన్ని అన్‌లైన్‌లో ఎక్కించాలని కోరారు. మహా నంది మండలం గాజులపల్లె నివాసి జయమ్మ తనకు సర్వేనం.34లో 16 సెంట్ల భూమి ఉందని ఆ భూమిలో కరెంటు తీగలు వెళ్తున్నాయని తొలగించేం దుకు విద్యుత్‌అధికారులు అధిక మొత్తం లో చార్జీ చేస్తున్నారు. తొలగించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో 215 మంది అర్జీదారులు తమసమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు.

వైసీపీకి భారీ షాక్

- వైసీపీ నుంచి బిజెపిలో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు

ఆళ్లగడ్డ, ఆగష్టు 21, ప్రభాతవార్తః వైసీపీ పార్టీ నుండి బిజెపిలోకి ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జీ భూమా కిశోర్‌రెడ్డి అధ్వర్యంలో 50 కుటుంబాలు బిజెపిలో చేరారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడిగా వున్న భరత్‌కుమార్‌రెడ్డి తన అనుచరులుతో కలిసి బిజెపిలో చేరారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనా ్నరు.

విచారణతో న్యాయం : ఎస్పీ కృష్ణ కాంత్

: స్పందన కార్యక్రమానికి 96 ఫిర్యాదులు

కర్నూలు, ఆగష్టు 21, ప్రభాతవార్త : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిం చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) జోహరాపురం ఇందిరమ్మ గృహాలలో ఉన్న పట్టా స్థలాన్ని నాకు తెలియకుండా భూమి పట్టా మార్పిడి చేసి వేరే వ్యక్తులు ఆక్రమించుకు న్నారని కర్నూలు, సాయిబాబా నగర్ కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు. 2) కర్నూలు, మాధవ నగర్ కు చెందిన ఒక ప్రవేట్ స్కూల్ లో ఇద్దరు పిల్లలకు అడ్మిషన్ ఫీజు కట్టిన వెంటనే డ్రాప్ అయిన కూడా 6 నెలల నుండి కాలాయాపన చేస్తూ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కర్నూలు, శ్రీరాం నగర్ కు చెందిన రేష్మ ఫిర్యాదు చేశారు. 3) ఇద్దరు వ్యక్తులు నా పొలానికి దారి లేకుండా చేసి నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని నందవరం, నాగలదిన్నె గ్రామానికి చెందిన చిన్న మునెప్ప ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు, బళ్ళారి చౌరస్తా లోని యం.జి బద్రర్స్ జే.సి.బి షోరూమ్ లో కూలీ పని కి వెళ్ళడంతో సెల్స్ మెన్‌గా పని చేస్తున్న వేంకటేశ్వర్లు, బల రాము డు నన్ను నమ్మించారు. రూ. 1లక్ష ఇచ్చి ఆశ చూపిం చారు. నా ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకొని నా పేరు మీద లోనుతీసుకున్నారు. 3 కంతులు కట్టారు. తరువాత వాహనం లేకుండా చేశారు. ఫైనాన్స్ కంతులు కట్టకుండా వెళ్ళి పోయారు. ఇప్పుడు నన్ని

కంతులు కట్టమని మోసం చేస్తున్నారని కర్నూలు మండలం, దేవమాడ గ్రామం కు చెందిన నాగన్న ఫిర్యాదు చేశారు.5 హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కౌతాళం గ్రామానికి చెందిన మహిళ రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేసిందని నందవరం మండలం, పోనకల దిన్నె గ్రామానికి చెందిన ప్రదీప్ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు , సిఐలు పాల్గొన్నారు.

టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ - మాజీ ఎమ్మెల్యే

(తరువాయి) అదే విధంగా నవరత్నాలు అనే పథకాలతో ప్రజలను నవమోసాలు చేస్తున్నర న్నారు. అలాగే ప్రతి సంక్షేమ పథకాల్లో నిబంధనలు పెడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నరన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతుందన్నారు.నాడు పాద యాత్రలో అమ్మఒడి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు ఇస్తామని చెప్పి నేడు అధికారం చేపట్టిన తరువాత కేవలం ఒకరికి మాత్రమేనని నిబంధనలు పెట్టడం ఎంతవరకు సమంజసమని అందులో కూడా పాఠశాల అభివృద్ధి కొరకు అని కేవలం రూ.13వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదే విధంగా దేశంలో ఎక్కడాలేని విధంగా మన రా ష్ట్రంలోనే ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలు,ఆర్టీసీ చార్జీలు,వంటగ్యాస్,నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు వాటిని కొనే పరిస్థితిలో లేరన్నారు.అలాగే వైసీపీ అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ఏదైతే నిరుద్యోగులకు హామీ ఇచ్చారో నేడు దాన్ని విస్మరించారన్నారు.నిరుద్యోగ యువత కోసం ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేడు జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మార్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని నెలకు రూ.2వేలు నిరుద్యోగ భృతి అందించడం జరిగిందని కాని వైసీపీ అధికారంలోకి వచ్చాక దాన్ని కూడా ఇవ్వడంలేదన్నారు.అదే విధంగా వైసీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకుంటుందని అధికారంలోకి వచ్చాక రైతన్నలను పట్టించుకోవడంలేదన్నారు. రైతుభరోసా పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే రూ.13500 ఇస్తామని హామీ ఇచ్చి నేడు కేంద్రం ఇస్తున్న దానితో కలుపుకుని మొత్తం తామే ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నరన్నారు.అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని కల్పించడంలేదన్నారు.పంట ఇన్‌పుట్ సబ్సిడీ కూడా కేవలం వైసీపీకి చెందిన వారికే లభిస్తుందని ఇతరులకు లభించడంలేదన్నారు.కొత్తగా రైతన్నల మోటర్లకు మీటర్లు బిగిస్తామని వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నరన్నారు. పాద యాత్రలో దశలవారిగా సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని కేవలం ఫైవ్‌స్టార్,త్రీస్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని హామీ ఇచ్చి నేడు ఉన్న షాపులేకాక పెంచుకుంటూ పోవడం జరుగుతుందన్నారు.గతంలో ఉండే బ్రాండ్లను తొలగించి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాసిరకం బ్రాండ్లను తీసుకురావడం జరిగిందని వాటిని సేవించిన ప్రజలు అనారోగ్యానికి గురై మరణించడం జరుగుతుందన్నారు.అదే విధంగా నాసిరకం బ్రాండ్లను తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరన్నారు.అదే విధంగా గత టీడీపీ ప్రభుత్వంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,కాపు, మైనార్టీలకు సంబంధించిన పలు కార్పొరేషన్లను తీసుకువచ్చి వారి వ్యాపారాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరిగిందని అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం దాన్ని కూడా విస్మరించిం దన్నారు.రాష్ట్ర ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవలే జరిగిన మహానాడులో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఒక మినిమేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.మహాశక్తి సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతిఒక్కరికి నా య్యం జరుగుతుందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బురానుద్దీన్,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, మండల,గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కర్నూలు జిల్లాకు ఏమి చేసింది..?

(తరువాయి) నగరంలో వేసే రోడ్లు కాకుండా రూ.130 కోట్లతో కర్నూలు నగరంలో మురుగునీటి శుద్ధి కేంద్రం 30కోట్లతో మునిసిపల్ కార్యాలయం, దాదాపు వంద కోట్లతో సుంకేసుల నుండి కర్నూలు నీటి సరఫరా పెంపు పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, ఎప్పుడైతే అనుమతలు పొందుతామో ఆరోజు హైకోర్టు స్థాపిస్తాం అన్నారు. ఆలోపు నగరంలో జగన్నాథ గట్టుమీద బ్రహ్మాండమైన జ్యూడీషియల్ సిటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో బాగంగా ఏర్పాటు చేస్తున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి త్వరలోనే ముఖ్యమ ంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేపడుతామన్నారు. రూ.140 కోట్లతో సిల్వర్ జూబ్లీ కాలేజిని అత్యాధునిక అభివృద్ధి చేస్తున్నామని, ఇది రాష్ట్రంలో అన్ని కళాశాలల భవనాల కంటే ఉత్తమ భవనంగా రూపొందిస్తున్నా మన్నారు. ఓర్వకల్ నోడ్‌లో 9వేలకు పైగా ఎకరాలలో పారిశ్రామిక హబ్, ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ కోసం రూ.400 కోట్లతో నీరిచ్చేందుకు పనులు చేపట్టాం అన్నారు. 1995-2003లో రాబడిన శాతం 12 కాగా, 2004-2009లో 21 శాతం రాబడి పెరిగిందన్నారు. 2014-2019లో రాబడి 6శాతం కాగా, సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో 16 శాతం రాబడి పెరిగిందన్నారు. ఇదంతా అభివృద్ధి కాదా..?సంక్షేమం, అభివృద్ధి రెండూ సమానంగా చూస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషితో ప్రజలకు భాద్యతాయత పరిపాలన అందిస్తున్నామని , పేద ప్రజలకు మంచి జరగడమే మన ప్రభుత్వ విధానం అన్నారు.

ప్రభుత్వం వైపే ప్రజలు ఉన్నారు

– రెండు వార్డులల్లో 80శాతం ఓట్లు మాకే –ఎంపిపి బుగ్గన

బేతంచెర్ల,ఆగస్టు21,ప్రభాతవార్త: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను అనుభవిస్తున్న ప్రజలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెంటే ఉన్నారన్నడానికి మండలంలో ఇటీవల జరిగిన రెండు వార్డుల ఉప ఎన్నికల్లో 80శాతం ఓట్లు రావడమే నిదర్శనమని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.సోమవారం స్తానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి,మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు,గూని నాగరాజులతోపాటు ఉప ఎన్నికల్లో విజయం సాధించిన వార్డుమెంబర్లతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎప్పుడు కనివిని ఎరుగనిరీతిలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.దీనిని చూసే ఈనెల 19న రహిమాన్‌పురం పంచాయతీలో 6వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన బి.ప్రసాద్‌ను దాదాపు 80శాతం ఓట్లతో గెలిపించడం జరిగిందన్నారు.అలాగే ఎంపెండేకల్ 10వ వార్డులోను వైసీపీ బలపరిచిన మిట్ట గోపాల్‌రెడ్డిని దాదాపు 63శాతం ఓట్లతో గెలిపించడం జరిగిందన్నారు.అలాగే అంబాపురం గ్రామంలో 1 వార్డుకు ప్రాతినిధ్యం వహించిన కొత్తపల్లె ఎరమల చనిపోవడంతో ఆయన భార్య కొత్తపల్లె చిన్నమద్దమ్మ బరిలో నిలిచింది.దీనికిగాను రైతులు,గ్రామస్తులు అందరు కలిసి నిర్ణయం తీసుకుని ఏకగ్రీవంగా చిన్నమద్దమ్మను ఎంపిక చేస్తే ప్రతిపక్ష పార్టీ వారు తాము బలపరిచిన అభ్యర్థి అనడం సరైందికాదన్నారు.చిన్నమద్దమ్మ సైతం మాట్లాడుతూ తాను ఏ పార్టీకి చెందిన దానిని కాదని తనకు రైతులు,గ్రామస్తులు కలిసి ఏకగ్రీవంగా వార్డుమెంబర్‌గా నిర్ణయించడం జరిగిందన్నారు.ఇకనైనా టీడీపీ నాయకులు,కార్యకర్తలు అసత్యప్రచారాలు మానుకవోడం మంచిదని లేకపోతే రెండు వార్డుల్లో చవిచూసినటువంటి ఘోర పరాజయాన్ని చవిచూడక తప్పదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరమేష్,బీరవోలు నాగేశ్వరరెడ్డి,పలువురు నాయకులు, కార్యకర్తలు, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,తిరుమలేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జెఎల్ పదోన్నతి కల్పించాలి

– ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షసాధింపు సరికాదు : ఎస్టీయు రాష్ట్ర నాయకులు

నంద్యాల విద్య, ఆగష్టు 21, ప్రభాతవార్తః ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు సరికాదని అన్ని సదుపాయాలు కల్పించామని చెబుతూ యాప్‌లతో ఉపాధ్యాయులకు పెనుభారాన్ని మోపి 117 జిఓతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియెట్ ప్రారంభిచారని అందులో ఉపాధ్యాయులకు జూనియర్ లెక్షరర్‌లుగా పదోన్నతి కల్పించాలని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు సోమేసుల చంద్రశేఖర్ డిమాండ్‌చేశారు. సోమవారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్షుడు అజాంబేగ్ అధ్వర్యంలో కార్యకర్తలతో ప్రతే్యక సమావేశాన్నినిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వులు జిఓఎంఎస్ నం.32 తేది 2008 సెప్టెంబరు 18న విడుదల చేసిన ప్రకారం మొత్తం ఖాళీల్లో 50 శాతం పోస్టులు డైరెక్టు రిక్రూటెమెంటు ద్వారా 40 శాతం బోధనేతర, ఉపాధ్యాయులతోమిగిలిన పోస్టులు భర్తీచేయాలని అదేశించారు. ప్రభుత్వం గుర్తురేగి నిబంధనల ప్రకారం అర్హత గల ఉపాధ్యాయులకు జూనియర్ లెక్షరర్‌లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ప్రభుత్వం వీరిని ఖాళీగా జూనియర్ కళాశాలల్లో వీరిని నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్టీయు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పట్టించుకోవడంలో విఫలం

నంద్యాల సిటి, ఆగష్టు 21, ప్రభాతవార్తః వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయిందని నంద్యాల నియోజకవర్గం టిడిపి నేత, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి తెలిపారు. సోమవారం ఓర్వకల్లు మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రైతు దీక్ష కార్ య్రకమానికి వెళ్లారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయలేదన్నారు. అంతేకాక ఎంతోమంది రైతులు తమ విలువైన భూములను త్యాగం చేసి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు అని పేరుచెప్పి అమరావతిలో రాజధాని నిర్మాణం చేపట్టకుండా అడ్డుపడడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత ్వంలో రైతుల ఆత్మహత్యలు జరిగాయని అవేదన వ్యక్తం చేశారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని రైతులు ధైర్యంగా ఉండాలని తెలిపారు.

మార్కెట్‌యార్డులో టార్పలిన్లు దొంగతనంపై విచారణ

కరూ ్నలు అర్బన్, ఆగష్టు 21, ప్రభాతవార్తః కర్నూలు వ్యవసాయ మారె ్కట్‌లో గత వారం రోజుల నుండి టార్పిలిన్లు దొంగతనంగా అమ్ముకున్న సిబ్బందిని ఏవరు ఎన్ని అమ్ముకున్నారు అనేదానిపై విచారణ చేస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలను చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అడగగా ఆయన మాట్లాడుతూ నిష్పక్షపాతంగా పూర్తి విచారణ చేపట్టామని ఏవరు దొంగలించారు. ఎన్ని దొంగతనానికి గురయ్యాయని అని విచారణ చేపట్టామన్నారు. అందులో భాగంగా ఈరోజులు విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంచార్జీగా విధులు నిర్వహిస్తున్న మధు అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ సహాయంతో దాదాపుగా 72 టార్పలిన్లు దొంగతనం జరిగిందని వీటి విలువ సుమారు రూ.1.80 లక్షలు అవుతుందని వీటిని దొంగలించింది తానే అని విచారణలో ఒప్పుకున్నట్లు తెలిపారు. అందుకు టార్పిలిన్లను లేదా అందుకు సరిపడ నగదును తిరిగి ఇస్తానని ఒప్పుకున్నందున పాలక మండలి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం మార్కెట్‌యార్డు కార్యదర్శి గోవిందు మాట్లాడుతూ గత వారం రోజులుగా దీనిపై విచారిస్తున్నామని ప్రస్తుతానికి ప్రభుత్వ సొమ్మును రికవరీకి అదేశించామన్నారు. అసిస్టెంటు మార్కెట్‌సూపర్‌వైజర్ నరసయ్యపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేధించామ న్నారు. పోస్టుమార్టం అంతా బాగానే ఉంది కానీ అసలు దొంగలించబడేవి ఎలా దొంగలించబడుతున్నాయి, రికవరీ చేయడానికి ఇన్ని తంటాలు పడాల్సిన అవసరం ఏమి? పోయేవాటిని పోకుండా అపే మెకానిజం ఏదైదా ఉందా? లేదా? ఈ పందికొక్కులను నివారించే సిసి కెమెరాలు ఎందుకు పనిచేయడం లేదు?

డిఎంఅండ్‌హెచ్‌ఓ కర్నూలు జిల్లాలో డిఈవో, స్టాఫ్ నర్సు పోస్టులు

కరూ ్నలు అర్బన్, ఆగష్టు 21, ప్రభాతవార్తః కర్నూలు జిల్లాలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డేటా ఎంట్రీ అపరేటర్ ఒక పోస్టు, లాస్ట్‌గ్రేడ్‌సర్వీసు ఒక పోస్టు, స్టా ్ఫ నర్సు ఒక పోస్టు, ఈ పోస్టులు భర్తీచేయడానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. విద్యార్హతలు 10వ తరగతి నుండి డిగ్రీ, జిఎన్‌ఎం బిఎస్సీ(నర్సింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సు 01-07-203 నాటికి 18 సంవత ్సరాల నుండి 42 సంవత ్సరాల మధ్యలో ఉండాలి. జీతం నెలకు డేటా ఎంట్రీ అపరేటర్‌కు రూ.15 వేలు, లాస్ట్‌గ్రేడ్‌సర్వీసుకు రూ.12 వేలు, స్టాఫ్ నర్సుకు రూ.22,500లు చెల్లించబడతాయన్నారు. ఈ అర్హతలు గల అభ్యర్థులు 23-08-2023 తేది ఇంటర్వూలకు హాజరుకావాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం కర్నూలు ఒక ప్రకటనలో తెలిపారు.

వార్తకు స్పందన

– హాస్టల్‌లో మరమ్మతులు చేపట్టిన అధికారులు

పత్తికొండ,ఆగస్టు21,ప్రభాతవార్త: పత్తికొండ ఎస్సీహాస్టల్-2లో నీటి కష్టాలు శీర్షికతో వార్త దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే.దీనిపై సోమవారం అధికారులు స్పందించి హాస్టల్‌లో మరమ్మతులు చేపట్టి నీటి సౌకర్యాన్ని కల్పించారు.

సదస్సును జయప్రదం చేయండి

నంద్యాల టెక్కె, ఆగస్టు 21, ప్రభాతవార్త: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సాధనకై సెప్టెంబరు 1వతేదిన జరిగే రాష్ట్ర సదస్సులో పెద్దఎత్తున్న రైతులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనే యులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, సీపీఐ నాయకులు పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడండి... దేశాన్ని రక్షించండి నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సుయాత్రలో భాగంగా నంద్యాల పట్టణంలో సాగునీటి ప్రాజెక్టుల సాధనకై జరిగే సదస్సు చేపట్టిందని అన్నారు. నరేంద్రమోడీ పాలనలో దేశ ప్రజలకు రక్షణ లేకుండాపోయిందని ప్రజల మధ్య మత కలహాలు సృష్టిస్తూ ప్రశ్నించే వారిపై ఈడీ, బుల్డోజర్లతో వారి ఇళ్లపై దాడులు చేస్తూ ్త ఇబ ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మహిళలపై హత్యాచారాలు జరుగుతున్న ఏ మాత్రం పట్టించుకోకుండా మోడీ మౌనవ్రతం పాటిస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి దాసోహం అయ్యారని రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని అన్నారు. వచ్చిన నిధులను కూడా నవరత్నాలకు మళ్లిస్తున్నారని దీంతో అనేక ప్రాజెక్టుల నిర్మాణాలు నిధుల్లేక అరకొర పనులు జరుగుతుండడంతో సంవత్సరాల తరబడి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు 26జిల్లాల్లో బస్సుయాత్ర చేపట్టామని రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు ఓటు ద్వారా బుద్ధి చెపాల్పని ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు సంజీవులు, జి.సోమన్న, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, సీపీఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడే స్వాతి నక్షత్ర వేడుకలు

బనగానపల్లెరూరల్,ఆగస్టు21,ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పావన నరసింహస్వామి స్వాతినక్షత్ర వేడుకలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పావన నరసింహమూర్తి విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా పావన నరసింహమూర్తి మాట్లాడుతూ ఈ స్వాతి నక్షత్ర వేడుకలకు ప్రతిఒక్కరు హాజరై స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.తద్వారా అనంతలోక పుణ్యం పొందవచ్చునని తెలియజేశారు.తదనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని కూడా గావిస్తామన్నారు.స్వామివారిని దర్శించుకునేందుకు అనేక ప్రాంతాలు సంబంధించిన భక్తులు వస్తుంటారని ముఖ్యంగా బనగానపల్లె పట్టణం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదే విధంగా స్వామివారి ప్రత్యేకత కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమని ఇడ్కికి వచ్చే భక్తుల విశ్వాసమని ఆయన తెలియజేశారు.ఈ స్వామినక్షత్ర వేడుకలకు భక్తులు పెద్దఎత్తున హాజరై శ్రీస్వామివారి వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు

నంద్యాల విద్య, ఆగస్టు 21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు-2023 అవార్డులు అందజేయన్నుట్లు జిల్యా విద్యాశాఖాధికారి కె.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత ఎంఈఒకు, మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు మండల విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారికి నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని గడువు ముగిసిన తర్వాత పంపిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని డీఈఒ తెలిపారు. ఈనెల 21 నుండి 24లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉపాధ్యాయుల ఎంపిక మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఎంఈఒ ద్వారా డివిజనల్ స్థాయిలో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఎంపిక డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు ద్వారా నిర్వహించబడునని తెలిపారు. 25నుండి 28వరకు జిల్లా స్థాయి కమిటీ జాబితాను తయారు చేస్తుందని 29 నుండి 31వరకు తుది జాబితాను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేస్తుందని డీఈఒ ప్రకటించారు. దరఖాస్తు చేసుకునే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతిపాదనలతో కూడిన ఒరిజినల్ పత్రంతో పాటు రెండు నకలు ప్రతులను సంబంధిత మండల విద్యాశాఖాధికారి లేదా ఉప విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో అందజేయాలని డీఈఒ కోరారు.

ఆకుమల్లలో టీడీపీ అభ్యర్థి విజయం

బనగానపల్లెరూరల్,ఆగస్టు21,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో 10వ వార్డు మెంబర్ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించారు.ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి శ్రీరాముల లత 5ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం జరిగింది.టీడీపీ అభ్యర్థికి 94ఓట్లు రాగా,వైసీపీ అభ్యర్థికి 89ఓట్లు మరియు ఇతరులకు 6ఓట్లు వచ్చిన విషయం అందరికి విదితమే.ఈ మేరకు సోమవారం ఆకుమల్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు టీడీపీ వార్డు మెంబర్‌గా గెలుపొందిన శ్రీరాముల లత పట్టణంలోని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి చేరుకుని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కాటసాని ఓబుళరెడ్డిని కలిసిన బీసీ కాలనీ యువకులు

బనగానపల్లె,ఆగస్టు21,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణం బీసీ కాలనీకి చెందిన షేక్షా,షాషా,ముక్తార్ తదితరులతోపాటు 50 మంది యువకులు సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుళరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.వీరంతా తెలుగుదేశం పార్టీ వర్గీయులని త్వరలోనే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్,పార్టీ నేతలు పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి,కోనేటి దుర్గా,కటికవానికుంట మోహన్‌రెడ్డి,బబ్లూ,ఇంతియాజ్,కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఈనెల 28 నుండి బనగానపల్లెలో సీపీఐ జీపుజాత

బనగానపల్లె,ఆగస్టు21,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో ఈనెల 28 నుండి రెండురోజులపాటు సీపీఐ జీపుజాత కార్యక్రమం నిర్వహించనున్నట్లు నంద్యాల జిల్లా ఏఐటీయుసీ అర్గనైజింగ్ కార్యదర్శి శివబాలకృష్ణ సోమవారం తెలిపారు.బనగానపల్లె పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో జరిగిన సమావేశంలో శివబాలకృష్ణ మాట్లాడుతూ సీపీఐ పార్టీ తలపెట్టిన బస్సుయాత్రకు అనుబంధంగా జీపుజాత నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈనెల 28,29 తేదిల్లో బనగానపల్లె,ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో జీపుజాత జరుగుతుందని తెలిపారు.28వ తేది ఉదయం 9గంటలకు పెట్రోల్‌బంకు సెంటర్ నందు జీపుజాత ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లానేతలు హాజరుకాను న్నట్లు తెలిపారు.సీపీఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సానుభూతిపరులు, కార్మికులు,కర్షకులు,అధిక సంఖ్యలో హాజరై జీపుజాత,బస్సుజాతలను విజయవంతం చేయాలని శివబాలకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ నాయకులు సుబ్బయ్య,గఫూర్, నాగాంజనేయులు,రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ వార్డు సభ్యుల రాజీనామా

చాగలమర్రి,ఆగస్టు21,ప్రభాతవార్త: మండంలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన 3 వార్డు సభ్యుల తోపాటు ఉపసర్పంచ్ తమ రాజీనామా పత్రాలను ఎంపిడివో మహబూబ్ దౌలాకు సోమవారం అందజే శారు.గ్రామానికి చెందిన 2వ వార్డు సభ్యురాలు,ఉపసర్పంచ్ సుబ్బలక్ష్మమ్మ,1వ వార్డు సభ్య రాలు అనురాధ,6వ వార్డు సభ్యురాలు సుధారాణి,8వ వార్డు సభ్యురాలు స్వర్ణలతలు తమ రాజీనామా పత్రా లను రాతపూర్వకంగా ఎంపిడివోకు అందజేశారు. ఇదిలా ఉండగా గ్రామంలో 8వార్డులు ఉన్నాయి. ఈ 8వార్డులు వైసీపీ మద్దతుదారులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.5వార్డుకు ఉప ఎన్నిక జరిగింది. వ్యక్తిగత కారణాలతో వార్డు సభ్యులు రాజీనామా చేసినట్లు ఉపసర్పంచ్ సుబ్బలక్ష్మమ్మ తెలిపారు.

వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

పత్తికొండ,ఆగస్టు21,ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో సరైన సమయానికి విధులకు హాజరుకాని సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు సీసీ రంగన్న డిమాండ్ చేశారు.స్థానిక ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు,నర్సులు, సిబ్బంది సరైన సమయానికి విధులకు హాజరుకావడంలేదని ఆయన ఆరోపించారు.దీంతో వివిధ రోగాలు,జబ్బుల బారిన పడిన ప్రజలు చూపించుకునేందుకు ఆసుపత్రికి వస్తే అక్కడ వైద్యులు,నర్సులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు పలు ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం 9గంటలకు విధులకు హాజరుకావాల్సిన వైద్యులు 10,10.30 గంటలైనా విధులకు హాజరుకావడంలేదని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు.వచ్చిన డాక్టర్లు ఫేస్ యాప్‌లో అటెండెన్స్ వేసుకుని తమకు కేటాయించిన గదుల్లో కూర్చోకుండా సెల్‌ఫోన్లల్లో మాట్లాడుకుంటూ రోగులను పట్టించుకోవడంలేదన్నారు.ఈ ప్రభుత్వాసుపత్

14సంవత్సరాలుగా ప్రారంభమునకు నోచుకోని
పంచాయితీ భవనము

అమడాల(కోవెలకుంట్ల),అగస్టు 21,ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకున్న గ్రామ మొదటి పౌరునికి కూర్చోవడానికి కూర్చిలేక,అలాగే పాలన చేయడానికి భవనము లేక పోవడముతో నిర్మించిన పంచాయితీ భవనము ఏకంగా 14సంవత్సరాలుగా ప్రారంభమునకు నోచుకోక ప్రస్తుతము శిథిలావస్థకు చేరుకున్న వైనము ఇది.వివరాలోకి వెళ్లితే నాటి ఉమ్మడి అంధ్రప్రదేశ్‌ను పాలించిన ముఖ్యమంత్రి నల్లారి కిరన్‌కుమారురెడ్డి ఒక్క స ంతకము రాష్ట్రవ్యాప్తంగా ఉన్ని గ్రామాల్లో పంచాయితీ భవనాలు నిర్మాణము చేపట్టాలని అదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా పల్లె సీమలు దేశ ప్రగతికి మెట్లు అలాంటి పల్లెసీమను పాలించు మొదటి పౌరునికి పాలన సాగించడానికి అలాగే సభలు సమావేషాలు ఏర్పాటుకు వార్డు మెంబర్లతో సమీక్ష చేయడానికి పంచాయితీ భవనాలు అవసరము అనే ఉద్దేశ్యము నాటి ఉమ్మడి అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ ్‌కుమారరెడ్డి ఒక సంతకముతో పంచాయితీ భవనాల నిర్మాణమునకు శ్రీకారము చుట్టారు.ముఖ్యంగా రాజ్యాంగ రిజర్వేషన్ ప్రకారము 30శాతము గ్రామాల్లో ఎస్సి, యస్‌టి, బిసి వారికి రిజర్వేసన్ కల్పిస్తున్న దృశ్య వారు ఎక్కడ పడితే అక్కడ కూర్చోని పాలన సాగించడానికి వీలుపడదు. కాబట్టి నాడు అయన పంచాయితీ భవనాల నిర్మాణమునకు పూనుకున్నారు.ఇందుకు కోసం మహాత్మగాందిజీ జాతీయ ఉపాది పథకము నిదులను వెచ్చించి నిర్మాణము చేపట్టాలని జిఓ విడుదల చేశారు.రూ 10లక్షల మంజూరు చేస్తున్న అదేశాలు జారీ చేశారు దీనితో ఉమ్మడి అంధ్రప్రదేశ్ వ్యాప్త ంగా అన్ని చోట్ల భవనాలు నిర్మాణము సాగింది.అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామంలో పంచాయితీ భవనము నిర్మాణమునకు గ్రామానికి చెందిన గోపిరెడ్డి దస్తగిరిరెడ్డి అనే రైతు స్థలము కూడా విరాళంగా అందించారు. దీనితో భనవము నిర్మాణము చేపట్టారు.అయితే నేటికి 14 సంవత్సరాలు అవుతున్న ప్రారంభమునకు నోచుకోలేదు. ఉమ్మడి ఎపి విడిపోయి ప్రత్యేకరాష్ట్రం ఏర్పడి కూడా దాదాపు 10సంవత్సరాలు అవుతున్న కూడా ప్రారంబించక పోవడముతో రహస్యము ఏమిటనే వాదనలు వినిపిస్తున్నా, ఎపి ఏర్పడి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి కూడా 4సంవత్సరాలు దాక అయింది. అందులో బాగంగా సచివాలయాలను,అలాగే అర్‌బికె, హెల్త్ క్లినిక్ భవనాలు, అలాగే వ్యవసాయ గిడ్డంగిలు వేగముగా నిర్మాణము చేస్తున్నారు. చాలా చోట్ల పూర్తి అయి ప్రారంభాలు చేపట్టారు కాని 14 సంవత్సరాలు క్రితము నిర్మాణము చేపట్టిన పంచాయితీ భవనము ఎందుకు ప్రారంభమునకు నోచుకోవడము లేదనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది ప్రస్తుతము అ భవనము అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అలాగే పక్కనే గేదెలకు సంబందించి షెడ్డు ఉండటము చుట్టు నివాసము ఉన్న వారు అక్రమణ చేయడము జరిగింది. దీనికి తోడు భవనానికి వెళ్లడానికి దారి కూడా లేకుండా ముళ్ల పొదలు మూసుకుని పోవడముతో అసలు అక్కడ పంచాయితీ భవనము ఉన్నది అనే విషయాన్నే మరచారు.దీనితో ప్రారంభమునకు ముందే శిథిలమై పోయింది.భవనానికి ఉన్న కిటికీలు,ఇతర ఐరన్ సామాగ్రీ పరుల పాలు అవుతున్నాయి ఇప్పటికై చిన్న పాటి మరమ్మత్తులు చేస్తే భవనమునకు పెట్టి రూ 10లక్షలు బూడిద పాలు కాకుండా ఉంటుందని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన

కర్నూలు మున్సిపల్, ఆగష్టు 21, ప్రభాతవార్త: ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం అని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఓల్డ్ కౌన్సిల్ హాల్ నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరిస్తు వాటి పరిస్కార దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఫోర్ట్‌క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలోన నివాసం ఉంటున్న మహేష్ తమ వీధి ఏరియాలో రోడ్డుకు ఇరువైపుల కొత్త మురికి కాల్వలు వేయాలని స్పందన కార్యక్రమంలో అర్చీ ఇచా ్చరు. ఎఫ్‌సిఐ కాలనీలో నివాసం ఉంటున్న ప్రవీన్‌కుమార్ తమ ఏరియాలో రోడ్లు నిర్మించాలని, స్పందనలో అర్జీ ఇచ్చారు. టెలికాం నగర్‌లో నివాసం ఉంటున్న యాకుబ్ తమ ఏరియాలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు కింద మురికినీరు నిల్వ ఉండడం వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. సోమిశెట్టినగర్‌లో నివాసం ఉంటున్న పాండురంగారావు తమ ఏరియాలో స్ట్రీట్ లైట్లు లేవని అక్కడ కొత్త స్ట్రీట్‌లైట్స్ కల్పించాలని స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చారు. మహావీర్‌నగర్‌లో నివాసం ఉంటున్న కాలనీ వాసులు తమ ఏరియాకు తాగునీటి పైపులైన్ కల్పించాలని స్పందనలో అర్జీ ఇచ్చారు. కార్య క్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వ ర్‌రావు, ఎస్‌ఈ వేణుగోపాల్, డిసిపి మోహన్‌కుమార్, మేనేజరు చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న నంద్యాల జిల్లాలో ముఖ్యమంత్రిచే వర్చువల్‌గా సోలార్ ప్రాజెక్టుల ప్రారంభం

నంద్యాల, ఆగష్టు 21, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లాలోని సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులను నెడ్‌క్యాప్ సంస్థ ద్వారా మంజూరుచేశారు. దీనిని వర్చువల్‌గా ప్రారంభించేందుకు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శిలాఫలకాన్నిఆవిష్కరిస్తారు. ఈకార్యక్రమానికి సంబంధిత మంత్రివర్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరుకావాలని జిల్లా కలెక్టరు నెడ్‌క్యాప్‌సంస్థ ద్వారా ఆహ్వానాలు పంపారు. ఈమేరకు బుధవారం ముఖ్యమంత్రి క్లుప్తంగా ప్రసంగించి 11.05 నుంచి 11.20 మధ్య వర్చువలుగా ప్రారంభిస్తారు. గ్రీన్‌కో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో 2300 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టు అవుకుమండలంలోని జూనూతల, ఉప్పలపాడు, కొండమాయనిపల్లె గ్రామాల పరిధిలో పిక్కిలిపల్లి తాండ సమీపంలో శిలాఫలకాన్ని అవిష్కరిస్తారు. ఎఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో 700 మెగావాట్ల సోలార్ పవర్‌ప్రాజెక్టు, 300 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు, పాణ్యం మండలం అలమూరు గ్రామ పరిధిలో కందికాయపల్లెసమీపంలో వ్యారీ స్టోరేజ్ గోడౌన్ పక్కన శిలాఫలకాన్ని ఏకోరియన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో 1000 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, 1000 మెగా వాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును, డోన్, బేతంచెర్ల మండలాల పరిధిలోని ముద్దవరం తదితర గ్రామాల పరిధిలో కొత్త రైతు భరోసా కేంద్ర సమీపంలో శిలాఫలకాన్ని అవిష్కరిస్తారు. ఈకార్యక్రమానికి అందరు పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టరు అదేశించారు.

తహశీల్దార్ రవికి టిడిపి నేతలు ఘనసన్మానం

తుగ్గలి,ఆగస్టు 21,ప్రభాతవార్త : ప్రజలకు సేవ చేయడం ద్వారానే ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు లభిస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహశీల్దార్ అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరిల ఆద్వర్యంలో ఉత్తమ అవార్డు గ్రహీత తహశీల్దార్ రవికి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో సేవలు చేయడం ద్వారానే సరైన గుర్తింపు అధికారులకు లభిస్తుందన్నారు. అలాగే అన్ని శాఖలలోని అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్,కృష్ణయ్య, పగడిరాయి కొత్తూరు చక్రపాణి,రవి,మల్లితో పాటు పలువురు పాల్గొన్నారు.

24న బిజెపి ఆద్వర్యంలో రిలేనిరాహార దీక్షలు

కర్నూలు రూరల్,ఆగస్టు 21,ప్రభాతవార్త : కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలంలోని పూడూరు,పడిదంపాడు గ్రామాల మీదుగా జాతీయ రహదారి ఎల్లమ్మ తల్లి దేవాలయం వరకు రోడ్డు అద్వాన్నస్థితిని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినప్పటికీ వారు పెడచెవిన పెట్టడంతో ఈ నెల 24,25వ తేదీల్లో అనగా గురు,శుక్రవారాల్లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్,కన్వినర్ సద్దల మధుకిషోర్‌లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి సూచనల మేరకు సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య సలహా మేరకు సోమవారం పూడూరు,పడిదంపాడు గ్రామాల పెద్దలతో కలిసి సమీక్షించి దీక్ష చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ మాసంలో గ్రామప్రజలతో కలిసి బిజెపి ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అయితే అప్పటి నుండి అనేకమార్లు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి,కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగినా ఇంతవరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. దీంతో రిలే నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయానికి యువత,గ్రామపెద్దలు,మహిళలు మద్దతు తెలియజేశారన్నారు. ఈ సమావేశంలో మండల ఇంచార్జ్ గంగాధర్,ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నా ్నరు.

అభయాంజనేయస్వామి వార్షికోత్సవం

అవుకు,ఆగస్టు21,ప్రభాతవార్త: అవుకు మండలంలోని లింగంబోడు గ్రామ మెట్ట వద్ద గత సంవత్సరం నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు చిన్నమ్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లింగంబోడు గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందుకుని స్వామికృపకు పాత్రులయ్యారు.

టీడీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్,ఆగస్టు21,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక శివరామ్ థియేటర్ సమీపంలో నివాసముంటున్న టీడీపీ నాయకుడు,శ్రీ విష్ణు ఫౌండేషన్ అధినేత కొణిదెల పుల్లారెడ్డి అనారోగ్యానికి గురై కర్నూలు నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి సోమవారం కర్నూలుకు చేరుకుని చికిత్స పొందుతున్న పుల్లారెడ్డిని పరామర్శించారు.అనంతరం డాక్టర్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,యనకండ్ల ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్(దూరవిద్య)ఇంటర్ చేరేందుకు 30 వరకు అవకాశం

నందికొట్కూరు,ఆగష్టు 21,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక దూరవిద్య విధానం ద్వారా ఇంటర్మీడియెట్ కోర్సులో చేరేందుకు ఈ నెల 30వ తేదీలోగా చేరేందుకు అవకాశం ఉందని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చునని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్‌సావలి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఓపెన్ స్కూల్ ద్వారా ఎస్.ఎస్.సి ఉత్తీర్ణులైన వారితో నియత పాఠశాలలో ఎస్.ఎస్.సి.పూర్తిచేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియెట్ చదవలేక పోయిన వారికి, కళాశాల చదువు మానేసిన వారికి ఇంటర్ ఫెయిల్ అయిన వారికి సార్వత్రిక విద్యా విధానంలో ఇంటర్మీడియెట్ కోర్సు చదువు కోవచ్చుననిఆయన తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసి ఆగష్టు 31,2023 నాటికి 15సంవత్సరాలు నిండిన వారు అర్హులని ఆయన తెలిపారు.

మైపర్‌లో ఘనంగా ప్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్

కర్నూలు విద్య ఆగష్టు 21, ప్రభాతవార్త: నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాలలో జెఎన్‌టి యుఏ అనంతపురం యూనివర్శిటి అధ్వర్యంలో ప్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.సునితారెడ్డ, ప్రిన్సిపాల్ సుల్తాన్‌పూర్ జెఎన్‌టియు హెచ్ హైదరాబాద్ మరియు హెచ్‌ఓడి సెంట్రల్ ఫార్మసిటికల్ సైన్స్ జెఎన్‌టియు హైదరాబాద్ వారు, డా.రామకృష్ణ, ప్రిన్సిపాల్ సైంటిస్టు సిఎస్‌ఐఆర్-ఐఐసిటి హైదరాబాద్ వారు, డా.సురేష్‌బాబు, కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, ఈకార్య క్రమంలో మాట్లాడుతూ జెఎన్‌టియుఏ యూనివర్శిటి వారు ఇన్‌సైట్ ఇన్‌టు ఎక్సిపిరియన్సిల్ అండ్ క్లినికల్ ఎడ్యుకేషన్ ఇన్ ఫార్మసీ అనే అంశంపై అవగాహన కార ్యక్రమం మైపర్‌లో నిర్వహించడం ఎంతో మంచి విషయమని తెలియజేశారు. ఈకార ్యక్రమంలో రాయలసీమలోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి,మైపర్ ప్రిన్సిపాల్ డా.సురేష్, అకాడమిక్ డీన్ ఎం రాజ్‌కుమార్ మరియు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

యువతను సామాజిక రుగ్మతుల బారీనపడకుండా కాపాడాలి

నంద్యాల రూరల్, ఆగష్టు 21, ప్రభాతవార్త: దేశ జనాభాలో 30 శాతం పైబడి ఉన్న యువత శక్తియుక్తులు దేశ సంక్షేమానికి సద్వినియోగం కావాలని యువతను సామాజిక రుగ్మతల నుండి కాపాడాలని జమాతే ఇస్లామీహింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమ్మద్‌లు పిలుపునిచ్చారు. 2023-25 ద్వివార్షికానికి నంద్యాల పట్టణ ఐడియల్‌యూత్ మూమెంట్ (ఐవైఎం)కు నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన అబ్దుల్ రషీద్, అబీద్ వుశేన్‌లను అభినందించారు. ఐవైఎం పట్టణ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సమ్మద్ యువత దేశానికి చేసేసేవలు ఎంతో అవసరమని యువత ప్రమాదకర వయసులో సామాజిక రుగ్మతలకు త్వరగా ఆకర్శితులు అవుతున్నారని వారిని మంచి నడకలో తీర్చిదిద్దాలన్నారు. సామాజిక మాద్యమాల్లో యువత తమ శక్తినిర్విర్యం చేసుకోకుండా విద్య, ఉపాధి, సంపాదన కోసం తమ అమ్యూల సమయం వెచ్చించాలని సమ్మద్ యువతకు హితవు పలికారు. సమయం చాల విలువైందని భవిష్యత్తు కోసం మంచి కలలు గని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐవైఎం మాడ్యులేటర్ సలీంబాష, సలహాదారు అబుబకర్ సిద్దీఖ్, నవాజ్ ఖాన్, షఫీ, ఫజులేహాత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉద్యమాలే శరణ్యం - ఉద్యమం తప్పదు

నంద్యాల టెక్కె, ఆగష్టు 21, ప్రభాతవార్త: ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల మొండిగా వ్యవహరిస్తు వారి డిమాండ్లను పట్టించుకోకపోవడంతో ఉద్యమాలే పరిష్కార మార్గంగా భావిస్తున్నామని పా ్యప్టో సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం ప్యాప్టో అధ్వర్యంలో ప్రతే ్యక కార్య క్రమాన్ని జిల్లా చైర ్మన్‌మాధవస్వామి, జిల్లా సెక్రెటరీ జనరల్ మేకలసుబ్బన్న అధ్వర్యంలో ప్యాప్టో ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ప్యాప్టో సంఘం నాయకులు ఎపీటిఎఫ్ శివయ్య, ఎస్టియు శ్రీనివాసులు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్,యూటిఎఫ్ ప్రసాద్, దస్తగిరి, జమాను, ఎపీటిఎఫ్ శ్రీనివాసులు,జిల్లా నాయకులు రామకృష్ణయ్యల అధ్వర్యంలో ఈనెల 23న విజయవాడ కమిషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎదుట ధర్నా కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పనిసర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలకు బదిలీ చేడయం వల్ల సాధారణ బదిలీలకు అర్థం లేకుండా పోయిందన్నారు. ఉపాధ్యాయుల సత్తా నిరూపించుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. 117 జిఓ మూలంగా ప్రాథమిక విద్యావ్యవస్థ పతావస్థకు చేరుకుందని అరోపించారు. ఈజీఓను రద్దుచేసేవరు పోరాటం కొనసాగిస్తామన్నారు. సిపిఎస్ రద్దు తప్పమరో మార్గం లేదన్నారు. గత మూడు నెలలుగా 10 వేల మంది ఉపాధ్యాయుల వేతనాలు లేక ఎలా బ్రతుకుతారంటూ ప్రశ్నించారు. సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం

-మానవాళి మనుగడ, అభివృద్ధి, నాగరికత నీటిపై అధారపడ్డాయి

నంద్యాల విద్య, ఆగష్టు 21, ప్రభాతవార్త: అధునిక యుగంలో తరుముకొస్తున్న సంక్షోభానికి మానవుని అలోచనలే కారణమని సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారంగా ఉన్నాయని నీరు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుందని రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ ప్రొఫెసర్ డా.జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామకృష్ణ విద్యాసంస్థల్లో నీటి సంరక్షణ, సేవ్ ద వాటర్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు ఎస్‌కే యూనివర్శిటి విశ్రాంతి ఫిజిక్స్ ప్రొఫెసర్ ఆర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ భావి తరాలకు నీటి సంరక్షణ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉన్నాయని మానవాళి మనుగడ అభివృద్ధి నాగరికత నీటిపై ఏవిధంగా అధారపడి ఉన్నాయో భావితరాలకు నీటి సంరక్షణ ఎంత ప్రాముఖ్యమో విద్యార్థులకు వివరించారు. అధునిక యుగంలో నీటి అవసరత ఎంతో ఉందని నీటి కొరత తరుముకొస్తున్న ఈసమయంలో మానవుడు ఎంతో జాగ్రత్తగా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నీటి వనరుల్లో ఎక్కువ శాతం సముద్రాల్లో ఉందని మనకు పనికివచ్చే నీరు కేవలం 3 శాతమే అన్నారు. సైన్స్‌పరంగా ఎంతో అభివృద్ధిన దేశాలు, జాంబియా, ఇతియోపియా, కెన్యా దేశాల్లో మంచినీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని జల సంక్షోభం దిశగా భారతదేశం పరుగులు తీస్తుందని నీరు వాడే తీరు మార్పురాకపోతే 20 సంవత్సరాలు గుక్కెడే నీరు కూడ దొరకని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో బౌతికశాస్త్ర విభాగం అధిపతి డా.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సి నాగరాజు, డి చెన్నకేశవరావు, ఎం సల్మా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఓ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

-తక్కువ పెట్టుబడి....అధికలాభం....వ్యాపారవేత్త

-పిజి కళాశాలలో విద్యార్థులతో వ్యాపారవేత్తలు ముఖాముఖీ

నంద్యాల విద్య ఆగష్టు 21, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ఓ మంచి పారిశ్రామిక వేత్తగా రూపాంతరం చెందేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు వేసుకోవాలని, ఇలాంటి ప్రణాళికలకు తక్కువపెట్టుబడితో ఎక్కువలా భం పొందిన వ్యాపారవేత్తల సలహాలను సూచనలు పాటిస్తే వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని రామకృష్ణ విదా ్యసంస్థల చైర్మన్‌ప్రొఫెర్ జి రామకృష్ణారెడి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పిజి కళాశాలలో నంద్యాల పట్టణానికిచెందిన వ్యాపార వేత్తలతో ముఖాముఖీ కళాశాల డైరెక్టరు హేమంత్‌రెడ్డి కళాశాల నిర్వాహకురాలు విజయకుమారి, ఏస్టేట్‌మేనేజర్ ప్రగతి రెడ్డిల అధ్వర్యంలో నిర్వహించారు. సృగృహాఫుడ్స్ యజమాని పద్మావతి మాట్లాడుతూ తను రూ.10 వేలతో పచ్చఉళ్లు ప్రారంభించి ఈరోజు కోట్ల రూపాయల వ్యాపారానికి ఎలా పోయింది విద్యార్థులకు వివరించారు. గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ బా ్యంకు కోచింగ్ దా ్వరా వేలాది మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించింది వివరించారు. మహిళా పారిశ్రామిక వేత్తలు ఎస్ఎల్ శిరోమణి, నాగమణి, సావిత్రమ్మలు తమ జీవితంలో ఎలా అభివృద్ధి సాధించామో విద్యార్థులకు వివరించారు. విదా ్యర్థులు చదువుకునే వయస్సులోనే స్వశక్తితో ఎదిగేందుకు అన్నిరంగాల కన్నా పారిశ్రామిక రంగం చాల గొప్పదని అందుకు అనుగుణంగా వారు జీవితంలో మంచి అడుగులు వేయాలని వారుకోరారు. కార్యక్రమంలో విద్యార్థి హేమలత శాస్త్రీయ నృత్య ప్రదర్శన కార్యక్రమం అందరిని అలరించింది. పారిశ్రామిక వేత్తలు వివిధ అంశాలపై జ్ఞానోదయం చేశారు. విద్యార్థినిలు కూడ పారిశ్రామిక రంగంలో ముందంజలో ఉండాలంటే ప్రణాళిక బద్ధంగా సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అపెక్స్‌లో ప్రత్యేక చొరవతో కడుపునొప్పికి చికిత్స

-ఘనంగా డాక్టర్లను సన్మానించిన బాధితుడు

కల్లూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త: కడుపునొప్పితో బాధపడుతున్న వ ్యక్తికి కర్నూలు నగరంలో అపెక్స్ అసుపత్రిలో ప్రతే ్యక చొరవతో డాక్టర్లు చికిత్స చేయడం వల్ల పూర్తిగా ఆరోగ్యంగా కోలుకున్న బాధితుడి కుటుంబ సభ్యులు సోమవారం అపెక్స్ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ మల్లిశ్వరీ, డా.రమణలను శాలువతో ఘనంగా సత్కరించి దేవుళ్ళ చిత్రపటాలను, స్వీట్స్ అందజేశారు. ఈసందర ్భంగా డాక్టర్లు మల్లిశ్వరీ, రమణలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందికోట్కూరు నెహ్రూనగర్‌కు చెందిన బండి వరుణ్‌కుమార్ హైదరాబాద్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తు జీవిస్తున్నాడు. ఈనెల 2వ తేది అకస్మాత్తుగా కడుపునొప్పి రావడంతో హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లు పరీక్షలు నిర్వహించి అపరేషన్ చేయాలని చెప్పడంతో కంగారు పడ్డారు. విషయం తెలుసుకున్న అతని బంధు వులు కర్నూలు నగరంలోని గాయ త్రి ఏస్టేట్ అపెక్స్ అసుపత్రిలో చికిత ్సకు అనుమతి తీసుకున్నారు. దీంతో 15 రోజులు చికిత్స అందించి అపరేషన్ ద్వారా అతని ఆరోగ్యం బాగుచేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజాసేవకే అంకితమైన డాక్టర్లను ప్రజలు ఇలా అభిమానించడంతో తమ సేవలు ఇంకా ఎంతో మందికి సంతోషంగా అందించేలా మనోధైర్యం వస్తుందని వారు తెలిపారు. బాధితుడు మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది ఎంతో జాగ్రత్తలు పాటించి తన ఆరోగ్యం బాగుచేశారని సంతోషం వ్యక్తం చేశారు. అపరేషన్‌లో సహకరించిన డాక్టర్లు చిట్టిబాబు, ప్రసన్నకుమారిలను అభినందిచారు. కార్యక్రమంలో అసుపత్రి సిబ ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు

చాగలమర్రి,ఆగస్టు21,ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో ఈనెల 22 నుండి 25 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లను ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో మహబూబ్ దౌలా తెలిపారు.సోమవారం ఎంపిడివో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల సచివాలయాల్లో ప్ర

టిటిడి డైరెక్టర్ పదవి రేసులో మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

-పార్టీ ఆవిర్భావం నుంచి నంద్యాల నియోజకవర్గంలో సేవలు

నంద్యాల సిటి, ఆగష్టు 21, ప్రభాతవార్తః వైఎస్సార్సీపీ నంద్యాల నియోజకవర్గ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి త్వరలో టిటిడి పాలక మండలి సభ్యునిగా పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈసారి ఖచ్చితంగా తమ అభిమాన నేత అయిన మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి డైరెక్టరు పదవి దక్కే అవకాశం ఉందని ఆయన అభిమానులు చెబుతున్నారు. వైయస్ఆర్‌సీపీ అవిర్భావం నుంచి మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్ని తానై జెండామోసి పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారు. ఈక్రమంలో 2017లో నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దాదాపు 13 రోజులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలోనే ఉండి ప్రచారం చేశారు. అంతేకాక మల్కిరెడ్డిది సొంత ఊరు కూడ పులివెందుల నియోజకవర్గంలోనే లింగాల మండలానికి చెందిన వారు ఇలా ఎన్నో సంవత్సరాలు వైసీపీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశారు. ఈక్రమంలో 2019లో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించినప్పటికి ఫలితం లేదు. ఎమ్మెల్సీ పదవి కూడ రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. ఆతరువాత కనీసం రాజగోపాల్‌రెడ్డి భార్య లలితకు పట్టణంలో కౌన్సిలర్‌గా ఎంపిక కావడంతో మున్సిపల్ చైర్మన్ పదవి వస్తుందని అందరు భావించినప్పటికి మరోక్కసారి నిరాశ ఎదురయింది. ఈక్రమంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 130 నామినేటెడ్ పోస్టులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్వర్యంలో భర్తీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈక్రమంలో టిటిడి పాలక మండలిలో 24 మంది సభ్యుల్లో ఒక డైరెక్టరు పదవి మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తప్పకుండా వస్తుందని నంద్యాల నియోజకవర్గంలో ఆయన అభిమానులు చర్చించుకుంటున్నారు.

స్పందన అర్జీదారులకు అన్నదాన వితరణ కార్యక్రమం

నంద్యాల సిటి, ఆగష్టు 21, ప్రభాతవార్తః కలెక్టరు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన ఆర్జీదారులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ అధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొని అర్జీదారులకు భోజనాన్ని వడ్డించారు. ప్రతి సోమవారం స్పందన ఆర్జీదారులందరికి స్పందన అర్జీదారులు అకలితో ఇబ్బందులు పడకుండా ఈకార్యక్రమం చేపట్టడం గర్వించదగ్గ విషయమని జేసీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ సిఇఓ సుబ్బారెడ్డి, నంద్యాల మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు పర్లా దస్తగిరి, డిఎఫ్ఓ రాజునాయక్‌లు పాల్గొన్నారు.

కొండలను అక్రమంగా తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆదోని,ఆగస్టు 21,ప్రభాతవార్త : ఆదోని ప్రాంతంలోని నల్లకొండ పాండురంగ స్వామి దేవాలయం సమీపంలో ఉన్న కొండలను అక్రమంగా తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన మండల నాయకులు యం పులిరాజు,వీరేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఇస్వి గ్రామానికి వెళ్లే దారిలో నల్లకొండ పాండురంగ స్వామి దేవాలయ సమీపంలో ఉన్న ఎర్రమట్టిని అక్రమంగా అధికార పార్టీ నాయకులు తరలిస్తున్నారని దీనివల్ల ప్రకృతికి చాలా నష్టం జరుగుతుందన్నారు. ఈ ఎర్రమట్టి అక్రమ తవ్వకాలపై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నిలిపివేయాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్పందించి అక్రమంగా తవ్విన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కిషోర్,గోవిందు,వెంకటేష్,మల్లికార్జున, వలిభాషా తదితరులు పాల్గొన్నారు.

అక్క తమ్ముడు అదుర్స్..

:- జేఈఈ అడ్వాన్స్‌లో మెరిసిన ఆణిముత్యం

మద్దికెర,ఆగస్టు 21,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో హరిజనవాడకు చెందిన దొల్ల విజయ్,శారదల కుమారుడు దొల్ల అఖీల్ అక్కకు తగ్గ తమ్ముడు అనిపించుకున్నాడు. గత ఏడాది జేఈఈ అడ్వాన్స్‌లో అక్క శృతి సాధించిన కాలేజీలోనే ఈ ఏడాది కూడా అఖీల్ జేఈఈ అడ్వాన్స్‌లో 1820ర్యాంకుతో ఐఐటి ధన్బాద్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించడం జరిగింది. ఇలా ఒకే కుటుంబం నుండి ఐఐటి విద్యాభ్యాసానికి ఎంపిక కావడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

పల్లె సీమల్లో పడేకేసిన పారిశుద్ధ్యం

అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు

పటించుకుని అధికారులు..చెత్తమయంగా రోడ్లు

ప్యాపిలి ఆగస్టు21(ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నప్పటికి పల్లెసీమలల్లో ఎటువంటి మార్పులు రావడం లేదు. దీనితో గ్రామీణాభివృద్ధి శాఖ ఖర్చు చేస్తున్న కోట్లాది రూపాయలు చెత్తకుప్పలలో చేరుతున్నాయి. ఏ దేశమెగినా ఏమున్నది గర్వకారణం అన్నరీతిలో ఏ పల్లెకు వెళ్ళిన ఏమున్నది చెత్తకుప్పలు, మురికికూపాలు తప్ప. దేశానికి పట్టుగోమ్మలుగా భావిస్తున్న గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచి మురికినీరు, చెత్తకుప్పలతో దర్శనమిస్తున్నాయి. పల్లెల్లో అంతంత మాత్రంగా ఉన్న పారిశుద్ధ్యం జీతాలు రాకపోవడం వల్ల పారిశుద్ధ్య కార్మికులు పనులు అటకెక్కిస్తే గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి దుర్గంధభరితాలుగా మారిపోతున్నాయి. మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం పడేకేసింది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో పారిశుద్ధ్య పనులకు వారు సెలవిచ్చారు. దీనితో కాలనీలోని డ్రైనేజి కాలువల్లో చెత్తాచెదారం పడి మురికినీరు రోడ్డుపైకి ప్రవహిస్తున్నాయి. కాలువలు దోమల నిలయాలుగా మారి అంటువ్యాధులకు కేంద్రంగా మారాయి. దోమల కాటుకు గురై అనారోగ్యం పాలవుతున్నప్పటికి అధికారులు పటించుకోవడం లేదు. అంతే కాకుండ నీళ్ల ట్యాంకును శుభ్రం చేసే నాధుడే కరువయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. నీళ్ల ట్యాంకు నిండిపోయి నీళ్ళు వృధాగా పోతున్నప్పటికి పటించుకునే వారే కనిపించడం లేదు. సచివాలయంపై సచివాలయం అని రాసిన బోర్డులో అక్షరాలు తుడిచిపెట్టుకుని పోవడం తో సచివాలయాన్ని మరో ప్రాంతానికి మార్చారనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించి పారిశుద్ధ్య పనులు చేయించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలు కోరారు.

రాష్ట్ర పంచాయితీ ఉప ఎన్నికలోల వైఎస్సార్సీపీ ప్రభంజనం

- ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పాలనకు అశేష జనవాహిని సంపూర్ణ మద్దతు
- 14 సంవత్సరాలు చంద్రబాబు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి

నంద్యాల క్రైం, ఆగష్టు 21, ప్రభాతవార్తః టిడిపి నాయకులారా ఒక్కరు వచ్చినా సరే.... కలిసి వంద మంది వచ్చినా సరే... ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా...అని ఎమ్మెల్యే ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయమని స్పష్టం చేశారు. ఏపీ పంచాయితీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రపభంజనం సృష్టించిందని 66 సర్పంచ్ ఎన్నికల్లో 30 ఏకగ్రీవాలు, 23 స్థానాల ఎన్నికల ఫలితాల్లో కలిపి 53 చోట్ల వైఎస్సార్సీపీ భారీ ఓట్ల మెజార్టీతో గెలిచిందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలితో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అత్యధిక స్థానాల్లో వైసీపీ మద్దతు దారులు ఘన విజయం సాధించారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో అశేషజనవాహిని సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 67గ్రామాల సర్పంచుల పదవులకు గాను 64 గ్రామాలకు ఎన్నికలు జరిగితే వాటిలో 30 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం. వైసీపీ మద్దతుదారులు గెలిచారన్నాఉ. మిగిలిన 34 సర్పంచ్ పదవుల్లో 23 చోట్ల వైసీపీ మద్దతు దారులు రాష్ట్రవ్యాప్తంగా విజయకేతనం ఎగురవేశారని మరోసారి రాష్ట్ర ప్రజలు వైసీపీని గెలిపించారన్నారు. 10 స్థానాల్లో టిడిపి మద్దతుదారులు, ఒకస్థానంలో జనసేన మద్దతుదారులు గెలుపు ఓటమి భారీగా జరిగిందన్నారు. 1.062 వార్డుల్లో 63 స్థానాల్లో ఎన్నికలు జరకపోగా ఎన్నికలు జరిగిన 243 వార్డుల్లో 149 వైసీపీ, 90 టిడిపి, జనసేన 1 మద్దతుదారులు విజయం సాధించారన్నారు. ఏకగ్రీవాలతో కలిసిరాష్ట్రవ్యాప్తంగా 810 చోట్ల ప్రజలు వైసీపీకి సంచలనమైన తీర్పు ఇచ్చారు. ఉమ్మడి జిల్లా నంద్యాలలో వైసీపీ బలపరిచిన అభ్యర్థి ఒకసర్పంచ్ స్థానంలో విజయం సాధించారు. అక్కడ మొత్తం 19 వార్డులకు గాను 16 చోట్ల వైసీపీ గెలుపు. వైసీపీ పని అయిపోయిందని పెద్దఎత్తున దుష్ప్రచారాలు టిడిపి నాయకులు చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. టిడిపికి ఎక్కడ ప్రజామద్దతు లేకపోయినా వైసీపీ ప్రభుత్వంపై లేనిపోని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో టిడిపి విషప్రచారాలు చేసినా చెప్పినా జరగనున్న ప్రజాక్షేత్రంలో వైయస్ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాక తప్పదని స్పష్టం చేశారు. తొందర ఎందుకు 9 నెలలు మాత్రం ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపుతో టిడిపి జెండా మటుమాయం అయిపోతుందని స్పష్టం చేశారు. 14 సంవత్సరాల టిడిపి పాలనలో రాష్ట్ర ప్రజలకు ఏమి చేసిందిలేదని అరోపించారు. లోకేష్ యువగళం, పవన్ కళ్యాణ్ వారాహి వాహిని, చంద్రబాబు పర్యటనలు చేసినా ప్రజలు నమ్మరని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, సుబ్బరాయుడు, పండు, పిల్లి కిరణ్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలను తొలగించేందుకే భూసంరక్షణ

చాగలమర్రి,ఆగస్టు21,ప్రభాతవార్త: రైతన్నల కష్టాలను దూరం చేయాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూసంరక్షణ పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.సోమవారం చాగలమర్రిలోని స్థానిక అమ్మవారి శాల కళ్యాణమండపంలో గ్రామ సర్పంచ్ తులశమ్మ అధ్యక్షతన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూసంరక్షణ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని మల్లివేముల,చాగలమర్రి గ్రామాలకు చెందిన రైతులకు రీసర్వే పూర్తయిన భూపత్రాలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి కార్యక్రమాన్ని రైతుల కోసం చేపట్టలేదన్నారు.దేశంలో మన రాష్ట్రంలోనే ఇలాంటి పథకాన్ని ముఖ్యమంత్రి అమలు చేశారన్నారు.రీసర్వే చేపట్టి వారి గెట్ల వద్ద హద్దురాళ్లువేసి డ్రోన్ల సహాయంతో సంబంధిత రైతుల భూములను ఖచ్చితంగా నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు.బ్రిటిష్ కాలం నాటి భూసర్వే మరల ఎలాంటి మార్పు రాకపోగా గ్రామాల్లో భూసమస్యలు అధికమయ్యాయన్నారు.చాలా ఏళ్ల నుండి రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యల శాశ్వత పరిష్కారానికి వైఎస్సార్ జగనన్న భూహక్కు భూసంరక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన ఈ సర్వే ఎవరు ట్యాంపర్ చేయలేని విధంగా భూహక్కు పత్రాలను రైతులకు అందజేస్తున్నమన్నారు. అలాగే మండలంలో వైఎస్సార్ జలకళ కింద మంజూరైన విద్యుత్ మోటర్లను ఆయన పంపిణీ చేశారు.సన్నా చిన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని సీఎం వైఎస్సార్ జలకళ కింద ఉచితంగా బోర్లు వేయడం వాటికి మోటర్లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు.రూ.3.93లక్షలతో ఐదు మందికి ఉచిత విద్యుత్ మోటర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్‌బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,మండల అధ్యక్షులు ముల్లారఫి,ఎంపిటిసిలు పత్తినారాయణ, లక్ష్మిరెడ్డి,ఫయాజ్,మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్,నాయకులు జగదీశ్వరరెడ్డి, గణేష్‌రెడ్డి,శేషరమేష్,ఆర్ఎస్ రమణ,వెంకటరమణ,ఖాదర్ బాషా,నాగేంద్ర,ఐడియా బాబు,బ్రహ్మానందరెడ్డి,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంపిడివో మహబూబ్ దౌలా,డీటీలు విజయ్‌కుమార్,శ్రీనివాసరెడ్డి,ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, ఏపీడీ సాంబశివుడు,ఏపీవో నిర్మల,వీఆర్వోలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓవర్‌లోడ్,లైన్ ట్రిపింగ్ పేరుతో కరెంట్ కట్

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

జూపాడుబంగ్లా, ఆగస్టు 21, ప్రభాతవార్త : వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతులకు శాపంగా మారింది. గత నెలలో కురిసిన అరకొర వర్షాలకు రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసుకున్నారు. ప్రస్తుతం వర్షం లేని కారణంగా సాగు చేసుకున్న పంటలు ఎండిపోతున్న తరుణంలో ఎమ్మెల్యే ఆర్థర్ చొరవతో జూపాడుబంగ్లా ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదల చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే కరెంట్ కోతల కారణంగా రైతులు నిరాశకు గురవుతున్నారు. ఓవర్‌లోడ్, లైన్ ట్రిపింగ్ అంటూ రైతులకు కుంటిసాకులు చెబుతూ ఎత్తిపోతల పథకానికి తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడంతో అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా ఇదే తంతు కొనసాగుతుండడంతో సహనం కోల్పోయిన వారు సోమవారం విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ట్రాన్సుకో ఏఈ కార్యాలయం ఎదుట రైతులు ధర్నాకు దిగారు. ఏఈ రామాచారిని కార్యాలయంలో నిర్బంధించే ప్రయత్నం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఏఈ రైతులకు హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మాకీ దుస్థితి పట్టిందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతి రాకపోతే మాకు చావే శరణ్యమని వాపోతున్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వ్యవసాయానికి,ఎత్తిపోతల పథకానికి ఇక నుండి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అయితే ఓవర్‌లోడ్ కారణంగా ఎత్తిపోతల పథకానికి తెల్లవారు జామున 5 గంటల నుండి ఉదయం 9.30 గంటలకు వరకు ఎత్తిపోతలకు సంబందించిన నాలుగు మోటర్లు ఆన్ చేసుకోవచ్చని, ఉదయం 9.30 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు రెండు మోటర్లు, 2 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు నాలుగు మోటర్లు రన్ చేసుకునేందుకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులు విద్యుత్ సరఫరా వేళలను గమనించాలని ఆయన కోరారు. అయితే ఎత్తిపోతల పథకం నాలుగు విద్యుత్ మోటర్లు రన్ అయ్యే విధంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి బుగ్గన

బేతంచెర్ల,ఆగస్టు21,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇప్పటికే ముస్లింకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని మరింత మెరుగైన సంక్షేమాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆకస్మికంగా పట్టణంలోని షాదిఖానా నందు నిర్మిస్తున్న వంటశాల,డైనింగ్‌హాల్ పనులను ఆయన పరిశీలించారు.పనుల్లో మంచి నాణ్యత పాటించాలని సూచించారు.అనంతరం ముస్లిం మైనార్టీ నాయకులు,పెద్దలతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ముస్లింలకు కావాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు.కొలుములపల్లె రస్తాలోని ఈద్గా చుట్టు కాంపౌండ్ నిర్మాణం చేపడతామని అలాగే కర్నూలు రహదారిలో గత ప్రభుత్వ హయాంలో షాదిఖానా పేరుతో చేపట్టిన నిర్మాణ స్తానంలో ఏదైనా ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా నిర్మాణాలు చేపడతామని ఆర్థిక మంత్రి అన్నారు.ఎప్పుడులేని విధంగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తేవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజా హుస్సేన్,మర్తుజావలి,నజీర్ అహమ్మద్,కాంట్రాక్టర్ అబ్దుల్ ఖాదర్,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

ప్రభాతవార్త కథనానికి స్పందన

సరస్వతి పుత్రులకు అభినందనల సత్కారాలు అన్నదాతను సన్మానిస్తున్న బంధువులు

ప్యాపిలి, ఆగస్టు 21(ప్రభాతవార్త): రైతు ఇంటిలో విద్యా కుసుమాలు, తండ్రి వ్యవసాయం..కుమారులు విద్యా వంతులు అన్న ప్రభాతవార్త కథనం ఆసక్తికరంగా మారి రైతు కుటుంబానికి చెందిన బంధువులో చలనం కలిగించింది. ప్రభాతవార్త కథనంపై స్పందించిన బంధువర్గం సోమవారం మండల పరిధిలోని కలుచట్ల గ్రామానికి చేరుకుని తండ్రి జోళ్ళ తిమ్మయ్య, కుమారుడు జోళ్ళ రాకేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు ఉన్నత విద్యను అభ్యసించి తమకు, గ్రామానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును తీసుకోని రావడం సంతోషంగా ఉందన్నారు. జోళ్ళ భీమేష్, జోళ్ళ రాకేష్‌ను యువత స్ఫూర్తిగా తీసుకుని ఉన్నతవిద్యను అభ్యసించి ఉన్నతస్థానాలను సాధించాలని కోరారు. ఉన్నత విద్యావంతుల గురించి వెలుగులోకి తీసుకుని వచ్చిన ప్రభాతవార్తకు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, పగిడిరాయి దేవేంద్ర, పత్తికొండ ఎల్లప్ప, ఎం.రామాంజనేయులు, జె.శ్రీరాములు, జోళ్లు రామచంద్ర, జోళ్ళు కొండా, జోళ్ళు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జిదారులకు అన్నదానము

నంద్యాల,హస్పటల్, ఆగస్టు 21,ప్రభాతవార్త : రాష్ట్రం ప్రభుత్వం ప్రతి సోమవారము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న స్పందన కార్యక్రమమునకు విశేష స్పందన లబిస్తుండగా అర్జిలు ఇవ్వడానికి వచ్చిన వారికి నంద్యాల జిల్లాలో అన్నదాన కార్యక్రమము చేస్తున్నారు.అందులోబాగంగా సోమవారము స్పందనకు 200మంది అర్జిదారులు రాగా వారందరికి మద్యహ్నాము రెడ్‌క్రాస్ అద్వర్యంలో అన్నదానము చేశారు. ఈ అన్నదానమును జేసి రాహుల్‌కు మారరెడ్డి స్వయంగా వడ్డించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ జిల్లా నలుమూలలనుండి ఎంతో ప్రయాస పడి తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చి ఉంటారని దీనికి తోడు వారి వద్ద డబ్బులు ఉంటాయో ఉండవో అనే మంచి ఉద్దేశ్యంతో రెడ్‌క్రాస్ సంస్థ చేస్తున్న అన్నదానము ఎంతో మంచిదన్నారు. ఈకార్యక్రమము సిఈఓ సుబ్బారెడ్డి, మున్సుపల్ కమీషనరు రవిచంద్రరెడ్డి, రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజునాయక్,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ మరమ్మత్తులకు రూ.808 లక్షలు మంజూరు : మంత్రి

కర్నూలు, ఆగస్టు 21, ప్రభాతవార్త : కలెక్టరేట్ భవన మరమ్మత్తుల నిమిత్తం రూ.808 లక్షలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ పునరుద్ధరణ నిమిత్తం రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో మరమ్మత్తుల అంచనా మొత్తం రూ.808 లక్షల పనులకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రహదారి మరియు భవనాల శాఖ అధికారులతో మాట్లాడుతూ కలెక్టరేట్ భవనం నందు వర్ష కాలంలో నీరు కారకుండా లీక్ ప్రూఫ్ పనులు, భవనంలో ఉన్న అన్ని టాయిలెట్స్ పునరుద్ధరణ, పాడైపోయిన కిటికీలను తొలగించి యూపివిసి కిటికీలు అమర్చుట, సన్ షేడ్స్, అవసరమైన చోట ఫ్లోరింగ్, సునయన ఆడిటోరియం నందు సీటింగ్, సౌండ్ ప్రూఫ్, సౌండ్ సిస్టం, ఫ్లోరింగ్, ఫాల్ సీలింగ్, ఏసి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సదరు మరమ్మత్తులను నాణ్యతతో నిర్మించి ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉండేలా భవనాన్ని సవరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా.జి.సృజనకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు శాసనసబ్యులు హఫీజ్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ బాబు, డిఈ రవిచంద్ర, 17వ వార్డు కార్పొరేట్ పద్మలత, ఆర్ అండ్ బీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌పై వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదు..!

:- ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వకూడదని అడ్డపడ్డ వ్యక్తి చంద్రబాబు

ఆదోని,ఆగస్టు 21,ప్రభాతవార్త : ముస్లి హక్కుల పరిరక్షణ చైతన్య సదస్సులో ఉమ్మి సలీం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని ముస్లిం మైనార్టీ నాయకులు,జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ నియాజ్ అహ్మద్,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ భాష,ఆర్టీసి రెహమాన్,రిటైర్డ్ ఎస్ఐ రహిమాన్,పట్టణ అధ్యక్షులు దేవా,నాయకులు చంద్రకాంత్‌రెడ్డిలు మండిపడ్డారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిఎం జగన్‌ను గద్దె దింపాలని చంద్రబాబుకు వత్తాసు పలికి ఇష్టానుసారంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తే చంద్రబాబు కోర్టుకు వెళ్లి ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వకూడదని అడ్డుపడ్డ వ్యక్తి చంద్రబాబు అన్నారు. నేడు సిఎం జగన్ పరిపాలనలో ముస్లింలకు డిప్యూటీ సిఎం,4ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,స్టేట్ డైరెక్టర్లు,మార్కెట్‌యార్డు చైర్మన్‌లు ఇలా అనేక పదవులు ముస్లింలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇక నంద్యాలలో జరిగిన సంఘటనకు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని అలాగే గోనెగండ్లలో జరిగిన సంఘటనపై సిబిసిఐడికి కేసు బదిలీ చేయడం జరిగిందని ఇవ